క్లుప్తంగా

నేడు బస్ పాస్ మేళా

చిట్యాల: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం దివ్యాంగులకు ఆర్టీసీ బస్‌పాస్ మేళాను నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులు సదరం సర్టిఫికెట్స్, ఆధార్‌కార్డు జీరాక్స్‌లతో పాటు రెండు పాస్‌ఫొటోలు, రూ.50లు చెల్లిస్తే బస్‌పాస్‌లను అందజేస్తామని తెలిపారు.

నేడు సన్నాహక సమావేశం

నల్లగొండ టూటౌన్ : ఈనెల 7న నిర్వహించనున్న బీజేపీ బూత్ కమిటీల మహా సమ్మేళన కార్యక్రమం విజయం కోసం శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో 9.30 గంటలకు సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ పట్టణ అధ్యక్షుడు చర్లపల్లి గణేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మోర్చాల బాధ్యులు హాజరుకావాలని కోరారు.

మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

మునుగోడు : నియోజకవర్గ పరిధిలోని చండూరు మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు శుక్రవారం రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్, విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డిల పర్యటనను బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు చండూరుకు చేరుకుంటారని పేర్కొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.7కోట్లు మంజూరు

మర్రిగూడ : సరంపేట నుంచి తండా మీదుగా దామెరభీమనపల్లి బీటీరోడ్డు నిర్మాణానికి రూ.7కోట్లను మంజూరు చేస్తున్నట్లు గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మునుగోడు ఉప ఎన్నిక సమయంలో ఇన్‌చార్జ్‌గా వ్యవహరించి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి చొరవతో ఈ నిధులు మంజూరైనట్లు స్థానిక నాయకులు పేర్కొంటున్నారు. త్వరలోనే పనులు ప్రారంభంకానున్నాయి.

టెండర్లు పిలవాలి

నల్లగొండ టౌన్ : దేవరకొండ ప్రభుత్వాసుపత్రిలో వంద పడకల ఏర్పాటుకు టెండర్లు పిలవాలని కోరుతూ గురువారం ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి కలెక్టరేట్ ఏఓ మోతీలాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఆస్పత్రిలో వందపడకలు ఉంటే 75పడకాలకే టెండర్లు పిలిచి అన్యాయం చేస్తున్నారని తెలిపారు. ఆయన వెంట రామేశ్వరమ్మ, ప్రణయ్, సునిత, రాములమ్మ, జయమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

కట్టంగూర్ : మండలంలోని ముత్యాలమ్మగూడెం జీపీ పరిధి బిల్లంకానిగూడెం గ్రామానికి చెందిన ఎల్క యాదయ్య(70) గురువారం అనారోగ్యంతో మృతిచెందాడు. జెడ్పీటీసీ తరాల బలరాములు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దహన ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మన్నెం సైదమ్మఅంజయ్య, యాదయ్య, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న సంతోష్‌యాదవ్

మర్రిగూడ : మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన యువత కానిస్టేబుల్ ఈవెంట్స్‌లో క్వాలిఫై అయిన వారికి మెయిన్స్ పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు రూ.25వేల ప్రోత్సాహకంతో పాటు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించే దిశగా చొరవ చూపాలని అభ్యర్థులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాలు, నర్సింహా, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న తండు సైదులు గౌడ్

నల్లగొండ రూరల్ : కనగల్ మండలంలోని శెరిలింగోటం గ్రామానికి చెందిన గునాలపూరి గంగయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. గురువారం కాంగ్రెస్ నాయకులు తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ, చంద్రం ఫౌండేషన్ చైర్మన్ తండు సైదలు గౌడ్ ఆ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోశమల్ల లింగయ్య, నర్సింగ్ మురళి, శ్రీకాంత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా 'డబుల్' ఇళ్లు

- వట్టిమర్తిలో పిల్లర్లు, స్లాబ్ దశలో నిలిచిన పనులు
- ఆరు నెలలుగా పనులు చేపట్టని కాంట్రాక్టర్
- ఇళ్ల మధ్య పెరిగిన కంపచెట్లు, పిచ్చిమొక్కలు



వట్టిమర్తిలో కంపచెట్ల మధ్య అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు

చిట్యాల : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్ల పథకం మండలంలో నత్తనడకన సాగుతుంది. ఇళ్ల నిర్మాణ పనులు ప్రస్తుతం మండలంలోని వట్టిమర్తి గ్రామంలో వంద ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టారు. కానీ అవి అసంపూర్తిగా మధ్యలోనే నిలిచిపోయాయి. ఈ నిర్మాణ పనులు ప్రారంభమయ్యి, నాలుగేళ్లు పూర్తయ్యాయి.

ఆరవై ఇళ్లకు మాత్రమే నిర్మాణ పనులు..

వట్టిమర్తిలో వందల ఇళ్ల నిర్మాణాలు మంజూరైతే ఆరవై ఇళ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టారు. ఆ పనులు కూడా 2018 జూలై నెలలో ప్రారంభించారు. అప్పటి నుంచి ఈ ఇళ్ల నిర్మాణం మందకొండి సాగుతుంది. ఆ నిర్మాణాల్లో నలభైఇళ్లకు మాత్రమే ప్రస్తుతం స్లాబ్ నిర్మాణాలు జరిగాయి. కొన్ని ఇళ్ల కు గోడల నిర్మాణాలు సాగుతున్నాయి. మరికొన్ని ఇళ్ల నిర్మాణాలు పిల్లర్ల దశలోనే నిలిచిపోయాయి. అయితే కొన్ని నెలల నుంచి ఆ ఇళ్ల నిర్మాణ పనులు నిలిచిపోయయాయి. దీంతో ఆ చుట్టు పక్కల ప్రాంతమంతా కంపచెట్లు, పిచ్చిమొక్కలతో నిండిపోయింది. ఆ ఇళ్ల నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ అడ్రస్ లేకుండా వెళ్లిపోయాడు. ఇప్పటి వరకు ఏ ఒక్కరూ ఆ ఇళ్ల నిర్మాణాలు పట్టించుకోలేదు.

ఆశగా ఎదురు చూస్తున్న పేదలు

సొంత ఇళ్లు లేని పేదలు ఈ డబుల్‌బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కసం ఎన్నో ఏళ్లు ఆశగా ఎదురు చూస్తున్నారు. మరోవైపు ఇళ్ల నిర్మాణాలు ఆగిపోయినా పట్టించుకోవడం లేదని ఇళ్లు లేని పేదలు వాపోతున్నారు. వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగాన్ని పెంచాలని, లబ్ధిదారుల ఎంపికను చేపట్టాలని పేదలు కోరుతున్నారు.

నోటీసులు అందజేశాం

వట్టిమర్తి గ్రామంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ కాంట్రాక్టర్ నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో అసంపూర్తిగా నిలిచిపోయాయి ఇప్పటికే సంబంధిత కాంట్రాక్టర్ నోటీసులు అందజేశాం. త్వరలోనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటాం.

– శంకర్‌బాబు, పీఆర్ఏఈ, చిట్యాల.

ఇళ్ల నిర్మాణ పనులు పూర్తిచేయాలి



వట్టిమర్తి గ్రామంలోనే నేను పూరి గుడిసె ఇంటిలోనే పిల్లలతో కలిసి ఉంటున్నాను. ప్రభుత్వం మా గ్రామంలో చేపట్టిన ఇళ్ల నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేసి, లబ్ధిదారుల ఎంపికను కూడా చేపట్టాలి. ఇందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలి.

– రాచమల్ల కవిత, వట్టిమర్తి

బీఆర్‌ఎస్‌తో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్న నాయకులు

కట్టంగూర్ : బీఆర్ఎస్ కేంద్రంలో అధికారంలోకి వస్తే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం కట్టంగూర్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో నార్కట్‌పల్లిలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పోగుల నర్సింహాగౌడ్, ఉపసర్పంచ్ అంతటి శ్రీనివాస్, మేకల జనార్ధన్, రమేష్, శివకుమార్, మేడి ఆంజనేయులు, పీర్ల సాలయ్య, ఏర్పుల యాదయ్య, సైదులు, వీరమళ్ల రామలింగం, తోట లక్ష్మయ్య, గోపగాని శంకర్, శ్రీను, సోవమ్మ, రాధ పర్వతాలు సైదమ్మ, తదితరులు ఉన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, జర్నలిస్టు సంఘం నాయకులు

నల్లగొండ టూటౌన్ : జర్నలిస్టుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఈనెల 8 నుంచి 10 వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర ద్వితీయ మహాసభల పోస్టర్లను గురువారం జర్నలిస్టులతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, టీయూడబ్ల్యూజే 143 జిల్లా అధ్యక్షుడు జయశంకర్‌గౌడ్, జర్నలిస్టులు రమేష్, దుర్గప్రసాద్, సుదీర్, శ్రీనివాసరెడ్డి, వెంకట్‌రెడ్డి, మదనాచారి, రవిగౌడ్, ఎస్.శ్రీనివాస్, మధు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభకు తరలిరావాలి

మునుగోడు : ఈనెల 8, 9, 10వ తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర మహాసభలకు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్‌గౌడ్ కోరారు. గురువారం మహాసభల పోస్టర్‌ను మునుగోడు జర్నలిస్టులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు దుర్గాప్రసాద్, కారేపల్లి సుధీర్ కుమార్, రమేష్ బాబు, మదనచారి, రాములు, ఇంద్రసేనారెడ్డి, కిష్ట, నరేష్, భిక్షం, ప్రభాకర్, విజయ్ పాల్గొన్నారు.

నాంపల్లి : టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో ప్రచార పోస్టర్ ను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండగోని శంకర్, జర్నలిస్టులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సునిల్‌కుమార్,మామిడి దుర్గప్రసాద్,ఎన్నమల రమేష్‌బాబు,మదనాచారి,గాలేంక గురుపాదం,కొరే మురళి,వినోద్‌కుమార్,ఊరుపాక వెంకటయ్య,విజయ్‌కుమార్,భక్త తుకారం పాల్గొన్నారు.

మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలి



సభ్యత్వం అందజేస్తున్న చెన్నబోయిన నాగమణి

నకిరేకల్ : చట్టసభల్లో మహిళల 33శాతం రిజర్వేషన్ కల్పించాలని ఐద్వా జిల్లా కార్యవర్గ సభ్యురాలు చెన్నబోయిన నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నకిరేకల్ ఐద్వా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళా సాధికారత అని గొప్పలు చెప్పుకొంటున్న ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించటంలో పూర్తిగా విఫలమైందన్నారు. రోజు రోజుకు మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నా అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు పన్నాల శశికళ, బహురోజు ఇందిర, సుంకి మణెమ్మ, స్వరూప, రేణుక, మంజుల, రమాదేవి, జానమ్మ ఉన్నారు.

ఎల్‌ఓసీ అందజేసిన ఎమ్మెల్యే

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పాలడుగు సుజాత అనారోగ్యంతో బాధపడుతుండగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స కొరకు నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రభుత్వం నుంచి రూ. 2.50 లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. అదే విధంగా పట్టణానికి చెందిన కంది కమలమ్మకు రూ.2లక్షల సీఎంఆర్ చెక్కును మంజూరు చేయించి గురువారం ఎమ్మెల్యే తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి, పట్టణ అధికార ప్రతినిధి సందినేని జనార్ధన్‌రావు, సర్పంచ్ నాగయ్య, చింత సైదులు పాల్గొన్నారు.



ఎల్‌ఓసీ అందజేస్తున్న కంచర్ల భూపాల్‌రెడ్డి

నేడు తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా



కార్మికులకు కరపత్రాలు అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

రామగిరి(నల్లగొండ) : జనవరి 6న అన్ని మండల తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిర్వహించే కార్యక్రమంలో స్కీం వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు.గురువారం తిప్పర్తి మండల కేంద్రంలో ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్కీంల ప్రైవేటీకరణను నిలిపివేసి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఆశ అంగన్‌వాడీ మధ్యాహ్న భోజనం, ఫీల్డ్ అసిస్టెంట్లను కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేష్, ఆశ వర్కర్ సీనియర్ మండల అధ్యక్షురాలు పార్వతమ్మ, మధ్యాహ్నం భోజనం వర్కర్ యూనియన్ అధ్యక్షురాలు యాదమ్మ, కార్మికులు సైదమ్మ, పూలమ్మ, రాజేశ్వరీ, పుష్పలత, రూతమ్మ, సత్తమ్మ పాల్గొన్నారు.

బస్‌పాస్ కౌంటర్‌ను ఉపయోగించుకోవాలి



బస్‌పాస్ కౌంటర్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్

నకిరేకల్ : టీఎస్‌ఆర్టీసీ సూర్యాపేట డిపో ఆధ్వర్యంలో నకిరేకల్‌లో ఏర్పాటు చేసిన బస్‌పాస్ కౌంటర్‌ను ప్రజలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురవారం నకిరేకల్‌లో బస్‌పాస్ కౌంటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి సోమ, బుధ, గురవారం ఉదయం గం .6 నుంచి గం.10 ల వరకు నెలవారీ టికెట్లు, స్టూడెంట్ బస్‌పాస్‌లు, దివ్యాంగుల బస్‌పాస్‌ల రెన్యూవల్ , కొత్తపాసులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డిపో అసిస్టెంట్ మేనేజర్ వెంకటమ్మ, నడికుడి వెంకటేశ్వర్లు, కంట్రోలర్ ఎంఏ మన్నాన్, మజీర్, నాగేశ్ ఉన్నారు.

టీయూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నకిరేకల్ : తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) నూతన క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు తమ వంతు కృషిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు సందినేని వెంకటేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షుడు పోతుల వెంకటనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బాణాల రాంరెడ్డి, మండల అధ్యక్షులు కోట మల్లయ్య, మండల అధ్యక్షుడు కోట మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మురళి, యాల ఎల్లయ్య, పల్స రామలింగయ్య, చౌగోని సత్యనారాయణ ఉన్నారు.

శ్రీనివాస్‌కు సన్మానం

చండూరు : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ అధ్యాపకుడిగా పనిచేస్తున్న ఐతరాజు శ్రీనివాస్‌కు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టర్ పట్టా పొందిన సందర్భంగా రచయిత, చాకలి ఐలమ్మ సంఘం ఫౌండర్ చైర్మన్ నాగిళ్ల శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎస్.శంకర్, భూతరాజు శ్రీశైలం తదితరులు ఉన్నారు.



శాలువాతో సత్కరిస్తున్న నాయకులు

బహుముఖ ప్రజ్ఞాశాలి సావిత్రిబాయి పూలే



మహిళా టీచర్లను సన్మానిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

నకిరేకల్ : సామాజిక సంస్కరణలకు నడుం బిగించిన బహుముఖ ప్రజ్ఞాశాలి సావిత్రిబాయి పూలే అని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహిళా కన్వీనర్ సీహెచ్ వరలక్ష్మి అన్నారు. సావిత్రి బాయ్ పూలే 192వ జయంతిని పురస్కరించుకుని నకిరేకల్‌లో గురువారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా చైతన్య సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆ సంఘం నాయకులు మహిళా ఉపాధ్యాయులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి యాట మధుసూధన్‌రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు నర్సింహ్మమూర్తి, శ్రీనివాస్, ఎండీ రఫీ, రఘు, శంకర్, మహిళా కన్వీనర్లు యాదమ్మ, మానస, పద్మలత, నాగేశ్, రాకేష్ పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

నల్లగొండ టౌన్ : మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని మిషన్‌భగీరథ కాంట్రాక్టు ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి డిమండ్ చేశారు. గురువారం స్థానిక ఎస్ఈ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తాగునీటి సరఫరా చేస్తున్న కార్మికులకు కనీసం వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ. 26వేల పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి కార్మికుడిని రెగ్యులరైజ్ చేయాలని డిమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జంజిరాల శ్రీనివాస్, అద్దెంకి నర్సింహ్మ, వెంకటేశ్వర్లు, మల్లేస్, మురళి, సైదులు, చారి పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వీరమోహన్

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణలో పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు సంఘం నాయకులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ అన్నారు. గురువారం పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు. పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిపోయారని, అర్హులైన పద్మశాలీలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, రేషన్ కార్డులు, 50ఏళ్లు దాటిన వారికి రూ.5వేల పింఛన్లు ఇవ్వాలన్నారు. సంఘం నియోజకవర్గ కన్వీనర్ పున్నా రాములు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు తిరందాసు వేణుగోపాల్, కార్యనిర్వాహక అధ్యక్షుడు రాపోలు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రావిరాల శ్రీనివాస్, కోశాధికారి చిలువేరు భిక్షం, కొంగరి నారాయణ, బ్రహ్మం, రవికుమార్, వినోద్, ప్రేమ్, నరేష్, జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రావిరాల శ్రీలత, ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, చంద్రశేఖర్, కిరణ్, నాయకులు తదితరులున్నారు.

అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని వినతి



ఎంపీఓకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

మర్రిగూడ : మండలంలోని తమ్మడపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనంబర్ 73, 74, 59, 60, 30లోని 40ఎకరాల అనుమతి లేని వెంచర్‌లో అక్రమంగా రోడ్లు, ప్లాట్లు ఏర్పాటు చేస్తున్నారని, తక్షణమే వెంచర్ పనులను నిలిపివేసి చర్యలు తీసుకోవాలని ఎంపీఓ ఝాన్సీకి తమ్మడపల్లి గ్రామస్తులు గురువారం వినతిపత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో రమేష్, రాజయ్య, శ్రీనివాస్, గిరి, రజాక్ తదితరులు ఉన్నారు.

బీజేవైఎం అధ్యక్షుడిగా వీరప్రసాద్

నల్లగొండ టూటౌన్ : బీజేవైఎం నల్లగొండ పట్టణ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన భూక్య సోనియా వీరప్రసాద్ నియమితులయ్యారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఐతరాజు సిద్దు గురువారం పార్టీ కార్యాలయంలో నియామకపత్రం అందజేసి మాట్లాడారు. పట్టణంలో పార్టీ పటిష్టత కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, షేక్ బాషా, గద్దం మహేష్ పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లను పట్టించుకోని ప్రభుత్వం



ధర్నా చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : సంక్షేమ హాస్టళ్లను తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్, మెస్ చార్జీలను పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఏఎస్‌డబ్ల్యూఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయన్నారు. కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ.అంజాద్, ఎస్ఎఫ్ఐ నాయకులు కుర్ర సైదానాయక్, వదూద్, జగన్‌నాయక్, వీరన్న, సంపత్, సమ్మద్, ఉపెందర్, కోటేష్, తరుణ్, ఆనంద్ తదితరులున్నారు.

కళ్లకు గంతలు కట్టుకొని నిరసన



పూలే విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న బీసీ సంఘం నాయకులు

మిర్యాలగూడ టౌన్ : బడుగు, బలహీన వర్గాలకు చెందిన ఐఏఎస్‌లకు కీలకశాఖల్లో ప్రాధాన్యత కల్పించకపోవడాన్ని నిరసిస్తూ గురువారం పట్టణంలోని సాగర్ రోడ్డులో గల మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన ఐఏఎస్‌లకు వారి సామర్థ్యాన్ని బట్టి పోస్టులను కేటాయించకుండా కేవలం కొన్ని వర్గాల వారికి కీలక పోస్టుల్లో నియమించడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, జయమ్మ తదితరులున్నారు.

విద్యార్థులకు అందని మధ్యాహ్న భోజనం

- కూలి గిట్టుబాటు కావడం లేదని ముందుకు రాని ఏజెన్సీలు
- ఇంటి నుంచి తెచ్చుకుని తింటున్న విద్యార్థులు
- భోజనం వండేలా చూడాలని కోరుతున్న తల్లిదండ్రులు



ఇంటి నుంచి భోజనం తెచ్చుకుని తింటున్న విద్యార్థులు

మునుగోడు : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు విద్యతో పాటు మధ్యాహ్న భోజనం పెడుతుంది. అలా దాదాపుగా 15ఏళ్ల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఈపథకం అమలు అవుతుంది. ప్రతి ఒక్క విద్యార్థికి భోజనంతోపాటు పౌష్టికంగా ఎదిగేందుకు కోడిగుడ్డ, పండ్లు అందిస్తున్నారు. అయితే మండలంలోని గూడపూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మాత్రం ఈ భోజనం అందడంలేదు. దీంతో విద్యార్థులు ఇంటి నుంచి టిఫిన్ బాక్స్ తెచ్చుకుని పాఠశాలలోనే తింటున్నారు.

ఆరు నెలలుగా ..

ఆ పాఠశాలల్లో 49మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కొన్నేళ్లుగా ఓ ఏజెన్సీ నిర్వాహకురాలు మధ్యాహ్న భోజనం వండి పెడుతుంది. అదే తరహాలో ఈ ఏడాది జూన్‌లో పాఠశాల ప్రారంభం కాగా అప్పటి నుంచి ఆ నెల 30వరకు భోజనం వండి పెట్టింది. అప్పటికే స్థానికంగా ఉన్న కొందరు నాయకులు ఏజెన్సీ నిర్వాహకులపై అధికారులకు ఫిర్యాదలు చేస్తామనడంతో పాటు మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అలాగే కూలి డబ్బులు గిట్టడం లేదని అప్పటి నుంచి పూర్తి వండిపెట్టడం మానేసింది. ఈ విషయం తెలుసుకున్న విద్యాశాఖ అధికారులు పాఠశాలను సందర్శించి ఆ నిర్వాహకుల ఇబ్బందిని అడిగి తెలుసుకుని మరల పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చింది. దీంతో ఆగస్టులో మరో మూడు రోజులు వండి పెట్టింది. ఆ తరువాత ఏమైందో ఏమో కాని మళ్లీ బంద్ చేసింది. దీంతో ఆ పాఠశాలలోని విద్యార్థులంతా ఇళ్ల నుంచి భోజనం తెచ్చుకుని తింటున్నారు. మరికొంతమంది విద్యార్థులు తల్లిదండ్రులు మధ్యాహ్న సమయంలో పాఠశాలకు భోజనాన్ని తీసుకొచ్చి తినిపించి వెళ్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని గతంలో వల్లే ఆ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండిపెట్టేలా చర్యలు తీసుకోవాలని పలువురు కొరుతున్నారు.

వండిపెడితే బాగుండు



పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం గతంలో మాదిరిగా వండిపెడితే బాగుండు. ఉదయం తినిపించి పంపిస్తే మధ్యహ్నం అక్కడే తిని ఇంటికి వచ్చే వాళ్లు. కానీ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం పెట్టకపోవడంతో వండుకొని వెళ్లి తినిపించి రావాల్సి వస్తుంది. అధికారులు, గ్రామస్తులు ప్రత్యేక చొరవ తీసుకొని ఏదో విధంగా భోజనం వండిపెట్టేందుకు ఒక్కరిని నియమించి విద్యార్థులకు భోజనం పెట్టించాలి.

– లావణ్య, విద్యార్థి తల్లి

ఎవరూ ముందుకు రావడం లేదు



గూడపూర్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండి పెట్టేందుకు గ్రామంలోని ఏ ఒక్కరూ ముందుకు రావడం లేదు. ఉన్న 49మంది విద్యార్థులకు గాను కూలి గిట్టుబాటు కావడం లేదంటే హెచ్.ఎం నెలకు రూ. వెయి, సర్పంచ్ కొంత సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. మరొకమారు గ్రామస్తుల సహకారంతో ప్రయత్నించి భోజనం అందించేలా చర్యలు తీసుకుంటాం.

– కె. నర్సింహా, ఎంఈఓ